# అర్హులైన పేదవారికి ఇల్లు నిరసన తెలిపిన అఖిలపక్ష నాయకులు

- గ్రామ సభ ద్వారా ఇందిరమ్మ ఇల్లు ఎంపిక చేయాలి.
- కాంగ్రెస్ పార్టీ అనుచరులకే ఇందిరమ్మ ఇండ్లు.
- గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ కు వినతి పత్రం.





జనసముద్రం న్యూస్ మే 3 :
మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీలో అర్హులైన పేదవారికి ఇల్లు ఇవ్వాలని అఖిలపక్షం నిరసన తెలియజేశారు గంధంపల్లి కొత్తపేట పంచాయతీలో ఈరోజు అఖిలపక్ష నాయకులు కొత్తపేట గ్రామపంచాయతీ ముట్టడి నిరుపేదలైన వారికి ఇల్లు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అర్హులైన నిరుపేదలకు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ అనుచరులకే ఇండ్లు ఇవ్వడం ఇది ఎంతవరకు కరెక్ట్ అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు గ్రామ సెక్రెటరీ ఆలీకి మెమొరండం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బండారి ఐలయ్య మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన మహోతరమైన కార్యక్రమం ఇందిరమ్మ ఇండ్ల పథకం ఈ పథకంలో అర్హులైన లబ్ధిదారులను వదిలిపెట్టి కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న వారికే ఇండ్లు ఇవ్వడం అనేది కరెక్ట్ కాదని ఆయన మాట్లాడారు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అవకతవకలు జరిగాయని ఇండ్ల ఎంపిక గ్రామ సభ ద్వారా గ్రామ ప్రజలకు తెలిసే విధంగా ఎంపిక చేయాలని ఆయన అన్నారు ఈ సందర్భంగా అవకతవకలు జరిగితే అధికారులైనా సరే క్షమించేది లేదని సీరియస్ గా యాక్షన్ తీసుకుంటామని ఒకవైపు మాట్లాడుతుంటే కొత్తపేట పంచాయతీకి 78 ఇల్లు వచ్చాయని చెబుతున్నారు మరి ఈ 75 ఇండ్లను ఎవరు సెలెక్ట్ చేశారని గ్రామ సెక్రెటరీని అడిగితే మాకు ఎలాంటి సంబంధం లేదు ఇదంతా ఎమ్మెల్యే గారి సమక్షంలో జరిగిందని చెప్పడం జరిగింది మరి ఎమ్మెల్యేకు కొత్తపేట పంచాయతీలో అర్హులు ఎవరు అనర్హులు ఎవరు అనే విషయం ఎలా తెలుస్తుంది ఇక్కడ ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులమని చెప్పుకునే వాళ్ళు చెప్పటం వల్లనే తెలుస్తుంది గానీ మాకు ఎలాంటి సంబంధం లేదని తప్పించుకుంటే వదిలి పెట్టే ప్రసక్తి లేదని తెలియపరిచారు. నిజమైన లబ్ధిదారులకి న్యాయం జరగాలని లేనిపక్షంలో నిరుపేదలైన వారు ఇబ్బంది పడతారని వారు మాట్లాడారు కచ్చితంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రజల సమక్షంలో జరగాలని గ్రామ ప్రజల సమక్షంలో సెక్రటరీ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక గ్రామ సభ ద్వారా తెలియపరచకపోతే ఈ కార్యక్రమాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్తామని ముందు ముందు రాస్తారోకో కూడా చేయటం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు మాదంశెట్టి నాగేశ్వరావు మాట్లాడుతూ పేదలైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఎంపిక చేయాలని అధికారులను ప్రశ్నించడం జరిగింది. కొత్తపేట ఎస్సీ కాలనీలో అర్హుడైనచింతరమేష్ అనితకు గ్రామపంచాయతీలో గ్రామసభ ద్వారా తెలియపరిచిన లిస్టులో పేరు ఉన్న ఫైనల్ గా రేషన్ కార్డు లేదు అని రిజెక్ట్ చేశారు. రేషన్ కార్డు లేదు అనే విషయం అధికారులకు ఎలా తెలుస్తుంది ఇక్కడ ఉన్న నాయకులు కావాలనే కార్డు లేదని ప్రచారం చేసి రిజెక్ట్ చేశారు చింత రమేష్ కు 2009లోనే రేషన్ కార్డు మంజూరు అయింది.అయినా అతని పేరు లిస్టులో లేకపోవడం ఎంతవరకు కరెక్ట్ ఈ లోపం అధికారులదా! ప్రజా ప్రతినిధులుదా! అలాగే తప్పెట్ల యాకయ్య వైఫ్ ఆఫ్ కోటమ్మ వీరికి రేషన్ కార్డు ఉంది ఇండ్ల స్థలం ఉండి ఇల్లు రాకపోవడం ఎంతవరకు కరెక్ట్ గ్రామ సెక్రెటరీ సర్వే చేయించినప్పుడు ఇంటి పన్ను పంపు బిల్లు కట్టించుకుని ఫోటో దింపుకొని లిస్టులో పేరు లేకపోవడం చాలా బాధాకరం ఈ విషయంపై గ్రామ సెక్రెటరీ ఆలీ గారిని వివరణ కోరగా మాకు కలెక్టర్ దగ్గర నుంచి ఎలాంటి లీస్ట్ గాని ఇన్స్ట్రక్షన్స్ గాని రాలేదని తెలియపరిచారు ఇలా మాట్లాడడం ఎంతవరకు కరెక్ట్ కాదని మాదంశెట్టి నాగేశ్వరావు ప్రశ్నించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు బండారి ఐలయ్య మాదంశెట్టి నాగేశ్వరావు పెనుగొండ వెంకటేశ్వర్లు మహమ్మద్ అలీ సెక్రటరీ బత్తిని సర్వయ్య తిప్పారపు జయరాజు చింత రమేష్ తప్పెట్ల యాకయ్య పందుల శ్రీను పుల్లూరు సురేష్ కృష్ణ నిరంజన్ పల్లెపంగు వెంకయ్య గొడ్డు గొర్ల తిరుపయ్య గ్రామ ప్రజలు అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధూప దీప నైవేద్య పథకంలో అవకాశం కల్పించండి

- దశాబ్దాల కాలంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తున్న అర్చకులు..
- ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్న ఇల్లెందుల రాజయ్య,కొత్తపల్లి రవీంద్ర చారి...




చిగురుమామిడి జనసముద్రం న్యూస్ మే 3:
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దూపదీప నైవేద్య పథకానికి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ఓగులాపూర్, ఉల్లంపల్లి గ్రామాల్లోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాలను ఎంపిక చేయాలని ఆలయాల అర్చకులు ఇల్లెందుల రాజయ్య,కొత్తపల్లి రవీంద్ర చారి, గ్రామాల ప్రజలు,భక్తులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. శనివారం వారు మాట్లాడుతూ ఓగులాపూర్,ఉల్లంపల్లి గ్రామాల్లోని శ్రీఆంజనేయ స్వామి ఆలయాల్లో దశాబ్దాల కాలంగా అర్చకత్వం చేస్తున్నామని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన తమను గత బిఆర్ఎస్ ప్రభుత్వం గుర్తించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం తమను గుర్తించి ఓగులాపూర్, ఉల్లంపల్లి గ్రామాల్లోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాలను ధూప దీప నైవేద్య పథకంలో చేర్చి తమను ఆదుకోవాలని దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖను,రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను వారు కోరారు.ధూప దీప నైవేద్య పథకంలో అర్హత కలిగిన ఆలయాలను గుర్తించి ఆలయాలకు నెలకు 4వేలు, అర్చకునికి నెలకు 6వేలు ఎండోమెంట్ తరఫున అందిస్తున్నట్లు వారు చెప్పారు. అన్ని అర్హతలు ఉన్న తమ ఆలయాలను గుర్తించి తమను ఎంపిక చేయాలని రాజయ్య,రవీంద్ర చారి ప్రభుత్వాన్ని కోరుతున్నారు.




# 5 వ తేదీనుండి ప్రత్యేక ఆధార్ క్యాంపులు

పుల్లలచెరువు, మే 3. జనసముద్రం న్యూస్:-
ఈ నెల 5 వ తేదీ నుండి 18 వ తేదీ వరకు మండలంలో ప్రత్యేక ఆధార్ క్యాంపు లు నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో బండారు.శ్రీనివాసులు తెలిపారు. 5 వతేదీన చాపలమడు గు,కోమరోలు, పుల్లల చెరువు,గండిబాయి గూడెం, అక్కపాలెం,6వతేదీనచాపలమడుగు,కోమరోలు,ఐటివరం, శతకొడు,7వ తేదీ పివి.పల్లి,మల్లపాలెం, రెంటపల్లి, శతకొడు,8వతేదీ పి.పల్లి,మల్లపాలెం,పుల్లల చెరువు,చౌటపాచర్ల,తెల్లగట్ల,12 వతేదీ గంగవరం,పెద్ద పీఆర్సీ,పుల్లల చెరువు,సిద్దినపాలెం,సింగుపల్లి,13 వ తేదీన గంగవరం,పెద్ద పీఆర్సీ,పుల్లల చెరువు,ఐటి వారం2,ముటుకు ల,14 వ తేదీన మానేపల్లి, యాంద్రాపల్లి,పుల్లల చెరువు,ఐటివరం2,ముటుకు ల,16 వ తేదీన మానేపల్లి,యాంద్రాపల్లి,పుల్లల చెరువు, మానేపల్లి,ముటుకు ల,17 వతేదీ నాయుడుపాలెం, రాచకొండ, పుల్లల చెరువు,మర్రివేముల,న ర జాముల తండా,18 వ తేదీ న నాయుడుపాలెం,రాచకొండ,పుల్లల చెరువు,మర్రివేముల,నరాజాముల తండా లలో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# మాచర్ల ప్రొసిబిషన్ అండ్ ఎక్స్ఛేంజ్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో నవోదయం 2.0 కార్యక్రమం.



పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్,, మే 03.
మాచర్ల నియోజకవర్గం, మాచర్ల పట్టణంలో, ది 03.04.2025 (శనివారం రోజు) న ప్రభుత్వము నాటుసారాయి నిర్మూలన కొరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవోదయం కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ కమిషనర్ గుంటూర్, మరియు డి.పి.ఈ.ఓ, మణికంఠ ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషను మాచర్లలో ఆకస్మికంగా తనిఖీ చేసి, నవోదయం 2. 0 కార్యక్రమంలో భాగంగా ఎడాప్షన్ ఆఫీసర్స్ తో ఇంట్రాక్ట్ అయ్యారు, రికార్డులు తనిఖీ చేశారు. నవోదయ 2.0 భాగంగా వీలైనంత త్వరగా సారారహిత గ్రామంలుగా చేయాలని ఆదేశించారు. గ్రామస్థాయి మరియు మండల స్థాయి కమిటీల ద్వారా గ్రామాలలో, ఏ కేటగిరి లోని గ్రామాలు అన్నిటిని కూడా సారారహిత గ్రామాలుగా ప్రకటించుకోవాలని దుర్గి, మాచర్ల, వెల్దుర్తి మండలాలను, ఈనెల చివరికల్లా సారారహిత మండలాలుగా ప్రకటించుకోనేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ యన్.వి. రమణ, యస్.ఐ, మరియు సిబ్బంది అందరూ పాల్గొన్నారనీ మాచర్ల ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ తెలియచేశారు.

# ఆశా కార్యకర్తలకు యూనిఫామ్ పంపిణీ



పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్ మే 3
డాక్టర్ బి రవి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, జిల్లాలోని అందరూ ఆశా కార్యకర్తలకు యూనిఫామ్ చీరలను అందజేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలోని అందరూ ఆశా కార్యకర్తలు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ జిల్లాను ఉన్నత స్థాయిలో నిలుపుటకు తమ వంతు కృషి అందజేయాలని తెలియజేసినారు.
ఈ కార్యక్రమంలో డాక్టర్ పద్మావతి, డిప్యూటీ డిఎంహెచ్ఓ, డాక్టర్ బి గీతాంజలి, జిల్లా ఎమునైజేషన్ అధికారి, సురేఖ, డి పి హెచ్ ఎన్ ఓ, సురేష్, డీసీఎం మరియు ఆశాలు సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తిరుపతికి పలువురు పరమార్శ

## అనారోగ్యంతో తిరుపతి తండ్రి నారాయణ గౌడ్ మృతి...




చిగురుమామిడి జనసముద్రం న్యూస్ మే 3:
మండలంలోని చిన్న మూల్కనూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్ తండ్రి బుర్ర నారాయణ గౌడ్(90) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను శనివారం పలువురు పరామర్శించారు.ఈ సందర్భంగా నారాయణ గౌడ్ మృతికి గల కారణాలను వారి కుమారులైన బుర్ర రంగయ్య,బుర్ర తిరుపతి, బుర్ర శ్రీహరి లను అడిగి తెలుసుకుని వారిని ఓదార్చారు. అందరితో కలివిడిగా ఉంటూ కుటుంబం ఎదుగుదల కోసం, సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేసిన నారాయణ గౌడ్ మృతి చాలా బాధాకరమన్నారు.నారాయణ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.ఈ కార్యక్రమంలో పింగిలి రాజిరెడ్డి, పింగిలి సంపత్ రెడ్డి,బుర్ర రాజయ్య,బుర్ర శ్రీను,అనగోని ఆంజనేయులు,చిలువేరి మల్లేశం, రాజయ్య కనకయ్య మల్లయ్య తదితరులు ఉన్నారు.

# పామిడిలో ఘనంగా పత్రికా స్వేచ్ఛ దినోత్సవ కార్యక్రమం



జనసముద్రం న్యూస్ మే 03( పామిడి)
పత్రికా స్వేచ్ఛ దినోత్సవంను పత్రిక విలేకరులందరూ నిజాలను నిర్భయంగా ప్రజాగళం విప్పుతూ ఎప్పుడు ఎక్కడ ఏమి జరిగినా ప్రజలకు తెలియజేసి ప్రజల మన్నలు పొందుతున్న పాత్రికేయులకు శనివారం రోజున పామిడి పట్టణంలో శ్రీ చైతన్య స్కూల్ నందు జన సైనికుల మధ్య ఘనంగా పత్రికా స్వేచ్ఛ దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పామిడి లోని సీనియర్ పాత్రికేయులు అయిన వంటి రౌతుల నాగరాజు, గద్దల మల్లికార్జున ఇరువురి ని సన్మానించి కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఆర్. కంబిరెడ్డి,రమణారెడ్డి, రాజు, కిరణ్ రాచేపల్లి శ్రీనివాసులు, భీమా చౌదరి,, ,సూర్యనారాయణ, సుబ్రహ్మణ్యం ఆచారి,బాలాజీ,రాజు మరియు జనసేన పార్టీ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి షేక్షావలి, లాలు, వడ్డే రాము, సూర్య,అంజి ,కత్రిమల సుబ్బు,లాయర్ సతీష్, మరియు పాత్రికేయులు హాజరయ్యారు.

## గ్రామాల వారిగా రెవెన్యూ సదస్సులు

జనసముద్రం న్యూస్, భీమారం మే 3:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం- 2025 లో భాగంగా భీమారం మండలాన్ని మంచిర్యాల జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ప్రభుత్వం ఎంపిక చేసి భూ సమస్యలు పరిష్కారానికి గ్రామాల వారీగా సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్టు తహసిల్దార్ ఎం సదానందం తెలిపారు, తహసిల్దార్ ఎం సదానందం మాట్లాడుతూ 5 తేదీన ఆరేపల్లి, బూర్గుపల్లి, భీమారం, వెల్లపల్లి, 9వ తేదీన పోలంపల్లి, మద్దికల్, పోతనపల్లి, రెడ్డిపల్లి,15 తేదీన కొత్తపల్లి, అంకుషాపూర్, ఆర్కపల్లి,దాంపూర్గ్రామాల్లో సదస్సులో నిర్వహిస్తున్నట్టు దీనిని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు

## డిండి ధనకుంట విషయంలో హై కోర్టు కీలక ఆదేశాలు

జనసముద్రం న్యూస్ మే 03 : డిండి :-
నల్లగొండ జిల్లా (గుండ్లపల్లి)డిండి మండల కేంద్రంలోని సర్వే నంబరు 14 లో గల 25.19 ఎకరాల శిఖం భూమిని ఇటీవల ఫార్మ్ ప్లాట్లుగా మారుస్తున్న విషయంలో పలువురు రైతులు మరియు గ్రామస్తులు ధనకుంటను పరిరక్షించాలని కోరుతూ తెలంగాణ ఉన్నత న్యాయస్థానంను ఆశ్రయించారు.ఈ విషయంలో శుక్రవారం కేసును పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి సి. వి. భాస్కర్ రెడ్డి ధనకుంటలో ఎటువంటి పనులు జరపవద్దని,రెవెన్యూ మరియు నీటి పారుదల శాఖలను సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.తెలంగాణ ఉన్నత న్యాయస్థానం ఆదేశాల పట్ల గుండ్లపల్లి( డిండి) రైతులు మరియు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఘనంగా కాంగ్రెస్ నాయకుల జన్మదిన వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా
(మే.03) జనసముద్రం న్యూస్
బీబీనగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీబీనగర్ మాజీ ఎంపిటిసి పంజాల వెంకటేష్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు గూడూరు నిఖిల్ రెడ్డి,బద్దం వాసుదేవ రెడ్డి,సిద్ధగొని శ్రీకాంత్ ల జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ మరియు మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి,టంటం లక్ష్మయ్య,సామల ప్రవీణ్ రెడ్డి,పల్ల భాస్కర్ రెడ్డి,ఎలిమినేటి సురేష్,అల్వా గోపాల్ రెడ్డి,మంచాల కుమార్,అల్వా సత్తిరెడ్డి,శ్రీశైలం గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు సోమ శివ కుమార్,దేశం విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## పెడనలో జాతీయ పత్రిక దినోత్సవ కార్యక్రమం

(జనసముద్రం న్యూస్ పేడనలి)మే3.
జాతీయ పత్రిక దినోత్సవ సందర్భంగా శనివారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం.జరిగింది

## వివాహ కార్యక్రమం లో పాల్గొన్న పంగులూరు, టీడీపీ నాయకులు

జనసముద్రంన్యూస్, మే 3 వెల్దుర్తి:
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు పులుసు చిదంబర రెడ్డి కుమార్తె పెళ్ళి శనివారం జరిగింది.
ఈ వివాహ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, డీసీ4 చైర్మన్ పంగులూరు అంజయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ కార్యక్రమం పలువురు టీడీపీ పార్టీ నాయకులు కూడా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించటం జరిగింది.



## జాతీయ కులగణ కేంద్రం ప్రభుత్వ ఆమోదంపై యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బీసీ కుల సంఘాలతో లోక్ సభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ గారికి అభినందనలు పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :
యాదాద్రి యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో భువనగిరి పట్టణ 10వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీ కమిటీ హాల్ లో జాతీయ కుల గణనకు కేంద్ర ప్రభుత్వం ఆమోదంపై బీసీ కుల సంఘాల నాయకులతో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ గారు లోక్ సభ ప్రతిపక్ష నేత భావి భారత ప్రధాని శ్రీ రాహుల్ గాంధీ గారికి అభినందన సభ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ గారు మాట్లాడుతూ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు శ్రీ రాహుల్ గాంధీ గారు 4700 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించి బడుగు బలహీన వర్గాలు ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటూ ప్రత్యక్షంగా వాళ్ల స్థితిగతులు చూస్తూ పాదయాత్ర చేస్తున్న తరుణంలో శ్రీ రాహుల్ గాంధీ గారు జాతీయ స్థాయిలో బీసీ కుల గణన చేయాలని బీసీ కుల గణన ద్వారానే బడుగు బలహీన వర్గాల ప్రజల జీవితాలలో వెలుగులు నింపువచ్చని నిర్ణయించుకొని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే బీసీ కుల గణన చేస్తానని శ్రీ రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్



బీసీ సంక్షేమ శాఖమాత్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారి నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగస్తుల చేత బీసీ కుల గణన చేయించడం చరిత్రత్మక నిర్ణయం తీసుకొని దేశ చరిత్రలోనే బీసీ కుల గణన చేసిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఉన్నదని లోకసభలో అనేకమార్లు శ్రీ రాహుల్ గాంధీ గా భారతదేశ వ్యాప్తంగా బిసి కుల గణన చేయాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం పై అనేకమార్లు ఒత్తిడి తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రంలో ఏ విధంగా బీసీ కుల గణన జరిగిందో అదే విధంగా జాతీయస్థాయిలో బీసీ కుల గణన చేయాలని రాహుల్ గాంధీ గారు కాంగ్రెస్ నాయకులు డిమాండ్ మేరకు నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి నేడు దేశవ్యాప్తంగా బీసీ కుల గణన చేస్తానని అనడం హర్షనీయమని అన్నారు ఈ



కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య 8యాదవ సంఘం నాయకులు పొడిచెర్ల కృష్ణ యాదవ్ నక్కల రాములు పద్మశాలి సంఘం నాయకులు కార్యకర్తలు కైరంకొండ వెంకటేష్ రాజమౌళి ఎలుగల రాజయ్య ముదిరాజుల సంఘం నాయకులు మాటూరి బాలేశ్వర్ పిట్టల బాలరాజ్ సాదం బాల మల్లేష్ రజక సంఘం నాయకులు ముదిగొండ వెంకటేష్ వడ్డెర సంఘం నాయకులు కవిత కుమారి సంఘం నాయకులు తాడూరి బాల మల్లేష్ అడ్వకేట్ పులిగిల్ల బాలయ్య నాకోటి రాము అమానతుల్ కాలియా నాగరాజు నల్లమాస రవి గౌడ్ బలరాం రెడ్డి ఆంజనేయులు గౌడ్ రత్న బిక్షపతి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## నేడు చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం ప్రత్యేక స్పెషల్ అన్నదానం







ముక్కా వారిపల్లి ,జనసముద్రం న్యూస్ మే 03:
ఆంధ్రప్రదేశ్ కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి, పుట్టినరోజు సందర్భంగా ముక్కా వారి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ముక్కా. రూపానంద రెడ్డి అభిమానులు మరియు ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ మెడికల్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం లోకేష్ బాబు చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి గారి జన్మదిన వేడుకలు మరియు వృద్ధులకు దివ్యాంగులకు బాల బాలికలకు అద్భుత అన్నదాన కార్యక్రమం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల నుండి అన్నదాన కార్యక్రమం అంతకుముందు కేక్ కటింగ్ మరియు పేద మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నట్లు జీవనజ్యోతి ఆనంద నిలయం బృందం ఓ ప్రత్యేక ప్రకటనలో తెలిపారు
ఆ దారిన వెళ్లే పాధ చారులు, చిరు వ్యాపారులు ఆకలి తీర్చుకోవాలని ఎదురుచూస్తున్న ప్రతి ఒక్కరు ప్రత్యేక ఆహ్వానంతో ఆకలి తీర్చుకోవాలని జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు







